తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## సిఎం పిఎగా శ్రీకాంత్ బాధ్యతలు



కుప్పం, జూన్ 16 ప్రభాతవార్త
సిఎం చంద్రబాబునాయుడు నూతన పిఎగా శ్రీకాంత్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో అందు బాటులో ఉన్న నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లాకు చెందిన శ్రీకాంత్‌ను ఇటీవల సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో తన వ్యకి ్తగత కార్యదర్శిగా నియమించ నున్నట్లు పేర్కొన్న విషయం విదితమే. దీంతో శ్రీకాంత్ పిఎగా బాధ్యతల్లో చేరారు. హిందూ పురం నియోజకవర్గంలో పి4బంగారు కుటుంబం కార్యక్రమం కోఆర్డినేటర్‌గా ఇదివరకు శ్రీకాంత్ పనిచేశారు.

## చల్లని తెల్లని ముత్యాలతో తాతయ్యగుంట గంగమ్మ



తిరుపతి, జూన్ 16 ప్రభాతవార్త:
మహిమాన్వితమైన తిరుపత గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ జాతర చివరి మంగళవారం ముత్యాల అలంకరణలో దర్శ నమిచ్చారు. ముత్యాలు తెల్లనివి... చల్ల దనాన్నినిస్తాయి. అంతటి ముత్యాలను తానే ఆలయంలో అలంకరించుకుని భక్తులకు దర్శనమివ్వడం విశేషం. మంగళవారం ఉద యం అమ్మవారికి ప్రత్యేక అభిషేకము చేసిన అనంతరము దాతలు కవిత, శివకుమార్, లీలాచంద్ర సహకారంతో ముత్యాల పూస లతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం నుండి ఆలయానికి వచ్చిన భక్తులకు ఛైర్మన్ నైనార్‌మహేష్‌యాదవ్, ఈఓ ఎ. జయకుమార్ దర్శన ఏర్పాట్లు చేయించారు.

### జనసేన జాయినింగ్స్ కమిటీ సభ్యుడిగా

## ఆరణి మదన్ నియామకం

### రాయలసీమ నుంచి ముగ్గురికి దక్కిన చోటు





తిరుపతి విద్య జూన్ 16 ప్రభాత వార్త
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేయడంపై జనసేన అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా కీలకమైన జనసేన పార్టీ జాయినింగ్స్ కమిటీ సభ్యుడిగా తిరుపతికి చెందిన యువనేత ఆరణి మదన్‌ను పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియమించారు. రాయలసీమ ప్రాంతం నుంచి ఈ ప్రతిష్టాత్మక కమిటీలో ఆరణి మదన్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ హరిప్రసాద్, టీసీ వరుణ్‌లకు కూడా చోటు కల్పించారు. తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు తనయుడిగా, పార్టీలో మొదటి నుంచి ఎంతో క్రియాశీలంగా, చురుగ్గా పనిచేస్తున్న మదన్‌కు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన శ్రేణులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాయినింగ్స్ కమిటీలో సభ్యుడిగా తనకు ఈ గొప్ప అవకాశం కల్పించినందుకు జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆరణి మదన్ కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో జనసేన పార్టీని మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కమిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు. సమాజంలో వివిధ రంగాల్లో స్థిరపడి మార్పును కోరుకునే తటస్థులు, ప్రముఖ సామాజిక వేత్తలు, అలాగే ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నేతలను జనసేన సిద్ధాంతాల వైపు ఆకర్షించేందుకు జాయినింగ్స్ కమిటీ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతుందని వివరించారు. త్వరలోనే పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ జాయినింగ్స్ కమిటీ సభ్యులతో అమరావతిలో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారని మదన్ వెల్లడించారు. ఇతర పార్టీల నుండి వచ్చే నేతలను చేర్చుకునే విషయంలో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో అధినేత తమకు దిశా నిర్దేశం చేయనున్నారని ఆయన తెలిపారు. యువనేత ఆరణి మదన్‌కు జాయినింగ్స్ కమిటీలో చోటు దక్కడంతో స్థానిక జనసేన నాయకులు, అభిమానులు

### క్షేత్రస్థాయిలో జోష్ నింపని

## విజయోత్సవ సభ!

### కార్యకర్తల్లోనూ వీడని అంతర్మథనం



ప్రభాతవార్త-తిరుపతి:
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు గడవడంతో నాలుగురోజుల క్రిందట తిరుపతిలో జరిగిన నమ్మకం, సంక్షేమం, అభివృద్ధిపేరుతో వేడుకలపై కార్యకర్తల్లో మిశ్రమ స్పందన కనిపిస్తోంది. తిరుపతి రూరల్ దామినేడు వద్ద ఈ నెల 12వ తేదీన నిర్వహించిన కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో ఆశించిన స్థాయిలో ఉత్సాహాన్ని నింపలేకపోయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ళ పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ పాల్గొని ప్రసంగించినప్పటికీ, ఆ ప్రసంగాలు కొత్త సందేశం కంటే గతంలో చెప్పిన అంశాల పునరావృతంగానే ఉన్నాయన్న చర్చ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం కష్టపడ్డ సాధారణ కార్యకర్తలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత దక్కడం లేదన్న అసంతృప్తి క్రమంగా పెరుగుతోందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి పనిచేసిన అనేక మంది కార్యకర్తలు ప్రస్తుతం నాయకత్వానికి దూరమవుతున్న పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. ఇదే సమయంలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం కంటే వ్యక్తిగత ప్రయోజనాలు, ఆర్థిక లాభాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుంటుండటం కూడా ప్రభుత్వ ప్రతిష్ఠపై ప్రభావం చూపుతోందని భావిస్తున్నారు. ప్రతిపక్షంగా ఉన్న వైసిపినాయకులను సమర్థంగా రాజకీయంగా ఎదుర్కొనే స్థాయి నాయకత్వం స్థానిక స్థాయిలో కనిపించడం లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసిన సీనియర్ నాయకులను పక్కన పెట్టడం, పదవులు పొందిన కొందరు బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించకపోవడం, క్షేత్రస్థాయిలో సమన్వయం లోపించడం వంటి అంశాలు కార్యకర్తల్లో నిరాశ, నిస్పృహకు కారణమవుతున్నాయని తెలుస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో అంతర్గత అసంతృప్తి పెరగడం నాయకత్వానికి హెచ్చరికగా మారుతోంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ప్రక్షాళన, కేడర్‌కు ప్రాధాన్యత, నాయకుల పనితీరుపై సమీక్ష వంటి అంశాలపై త్వరితగతిన దృష్టి పెట్టకపోతే భవిష్యత్తులో పార్టీకి రాజకీయంగా భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశముందని చర్చ సాగుతోంది. ప్రస్తుతం కనిపిస్తున్న అసంతృప్తి సంకేతాలను అధిష్ఠానం ఎంత త్వరగా గుర్తించి సరిదిద్దుకుంటుందన్నదే కూటమి ప్రభుత్వ భవిష్యత్తు రాజకీయ ప్రయాణంలో కీలకంగా మారనుంది.

## 21న నీట్-2026 ప్రవేశ పరీక్ష

### - పకడ్బందీ నిర్వహణకు పక్కా ఏర్పాట్లు
### - అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ సమావేశం



చిత్తూరు, జూన్ 16 ప్రభాతవార్త:
ఈ నెల 21వ తేదీన జరగనున్న నీట్-2026 ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేపట్టి పరీక్షను పక్కాగా నిర్వహించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డిఆర్‌ఓ ఛాంబర్‌లో డిఆర్‌ఓ మోహన్‌కుమార్ మంగళవారం నీట్-2026 పరీక్ష నిర్వహణపై రెవెన్యూ, పోలీసు, విద్య, వైద్య, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ మాట్లాడుతూ ఎంబిబిఎస్, బిడిఎస్, బిఎఎంఎస్, బిహెచ్‌ఎంఎస్ వంటి మెడికల్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశానికి ఎన్‌టిఎ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్వహిస్తున్న ఎన్‌ఇఇటి(నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలను చిత్తూరులోని మూడు పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాలలో 463 మంది విద్యార్థులు, సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రంలో 264 మంది విద్యా ర్థులు, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం స్కూల్ పరీక్షా కేంద్రంలో 384 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. ఈ పరీక్ష జూన్ 21వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి 5.15 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహన ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా పక్కా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలు, ప్రశ్నాపత్రాలు భద్రపరిచే ప్రదేశాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జనరేటర్‌లను సిద్ధం చేసి వుంచాలని ట్రాన్స్‌కో అధికారులను డిఆర్‌ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వేచి వుండటం కోసం షామియానా, నీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు పక్కా సమయానికి చేరుకునేలా బస్సులు నడుపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చిత్తూరు డిఎస్పీ వెంకట నారాయణ, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య, డిఇఓ కార్యాలయం నుండి వెంకటేశ్వరరావు, చిత్తూరు అర్బన్ తహసిల్దారు కులశేఖర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఐసిడిఎస్ కేంద్రాలలో

## చిట్టి గుడ్లు పంపిణీ

### ఇది చేతి వాటమా..? పర్యవేక్షణా లోపమా..?
### లబ్ధిదారుల ఆవేదన

చిట్వేలి, జూన్ 16, ప్రభాతవార్త:
ఆరు సంవత్సరాల లోపు పిల్లలతోపాటు గర్భిణీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర శిశు అభివృద్ధి సేవలు కొందరి వైఫల్యంతో నీరు కారుతున్నాయనీ పలువురు ఆరోపిస్తున్నారు. అన్ని పోషకాలకు మూలమైన కోడి గుడ్డులు పరిమాణం అత్యల్పంగా ఉండడమే దీనికి కారణం. పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ బృహత్తర కార్యక్రమం కార్యచరణలో సమర్థవంతంగా లేదని విమర్శలు వినబడుతున్నాయి. సరఫరా చేస్తున్న గుత్తేదారుడు చేతివాటంతో ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారని పలువురు అంటున్నారు. పంపిణీ చేస్తున్న గుడ్డు పరిమాణం 34 గ్రాములు మాత్రమే ఉండటం గమనార్హం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సుమారు 50 గ్రాముల బరువు ఉన్న కోడిగుడ్డును అందించవలసిన గుత్తేదారుడు ఇష్టానుసారం సరఫరా చేయడం విడ్డూరం. కాగా చిట్వేలి, పెనగలూరు రెండు మండలాలకు కేంద్రంగా పనిచేస్తున్న పర్యవేక్షణ అధికారి ఈ ఇబ్బందిని గుర్తించలేదా..? ప్రభుత్వానికి నివేదించలేదా? అన్న ప్రశ్నలు వినబడుతున్నాయి. పిల్లలు తల్లులు ముఖ్యంగా పేదలు ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు ఉన్నత అధికారులు సమీక్షించి సరైన పరిమాణపు గుడ్లు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు వాపోతున్నారు.

### శ్రీకాళహస్తీశ్వరాలయ

## అంబులెన్స్‌ల పనితీరు ప్రశ్నార్థకం!



దేవస్థానం వద్ద గాయపడ్డ వ్యక్తిని అంబులెన్స్‌లో తీసుకెళుతున్న బంధువులు

శ్రీకాళహస్తి, జూన్ 16 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం అంబులెన్స్ పనితీరు రోజురోజుకు తీసికట్టుగా మారుతుంది. మంగళవారం ఉదయం మూడో గేటు వద్ద ఓ భక్తుడు మూర్ఛ వ్యాధితో బాధపడుతూ అదుపుతప్పి పడి గాయాల య్యాయి. పరిస్థితి గమనించి భక్తులు దేవస్థానం అంబులెన్స్‌కు ఫోన్ చేసారు. సమాధానం చెప్పె దిక్కులేదు. దాంతో రక్తగాయాలతో బాధప డుతున్న బాధితుని బంధువులు అర్ధగంట అయినా అంబులెన్స్ రాకపోవటంతో విధిలేని స్థితిలో ఓఆటోలో గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం సకల సాదుపాయాలు కల్పిస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందిస్తున్నారు. అయితే వాటిని సద్వినియోగం చేయాల్సిన అధికార గణం ఎందుకో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ భక్తులకు అందించటం లేదు. లక్షలు వెచ్చించి అంబులెన్స్ దానికి ప్రత్యేకంగా ఓ డ్రైవర్ ఉన్నారు. అత్యవసర పరిస్థితిలో పరుగులు తీయాల్సిన వాహనం నిర్లక్ష్యం ముసుగు ధరించటంతో ప్రశంసలకు బదులు విమర్శలు ఎదుర్కొంటున్నారు.

**ఆసుపత్రి అంబులెన్స్ కూడా అంతే...**

శ్రీకాళహస్తి పట్టణంలోని బిపి అగ్రహారంలో మంగళవారం ఉదయం ఓ వ్యక్తి ప్రమాదంలో గాయపడ్డాడు. లేవలేని స్థితిలో ఉండగా పరిస్థితి గమనించిన జనం 108కు ఫోన్ చేసారు. అయితే ఈ వాహనం రావటానికి 25 నిముషాలు అలస్యం అయ్యింది. అత్యవసర పరిస్థితిలో ఆదుకోవటానికి ఏర్పాటు చేసిన వాహనాలు సకాలంలో రాకపోవటంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు.

## అత్యాసకు పోయి మొదటికి మోసం

### రూ.లక్షకు మూడు లక్షలు . . .రూ.15లక్షలతో ఉడాయింపు . . .పోలీసులకు ఫిర్యాదు

ఏర్పేడు, జూన్ 16 ప్రభాతవార్త
రూ.లక్షకు మూడు లక్షలు అంటూ ఓ సామన్యునికి ఆశ చూపి రూ.15లక్షలతో ఉడాయించిన సంఘటన మంగళవారం ఏర్పేడు మండల కేంద్ర సమీపంలో చోటు చేసుకుంది. ఓ సామాన్యుడు అల్యాసకు పోయి మొదటికి మోస పోయిన సంఘటన గురించి పోలీసులకు ఫిర్యాదు అందింది. వివరాలు ఇలా ఉన్నాయి. అత్యాస చూపి సామాన్యులకు బురిడి కొట్టిస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి తిరుపతి హైవేలో చోటు చేసుకున్న సంటనపై ఏర్పేడు పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి, మండలంలోని అంజిమేడు గ్రామ సమీపంలోని ఓ ప్రైవేటు దాబా వద్ద తిరుపతి జిల్లా తడ మండలం వెండ్లూరు గ్రామానికి చెందినకే. రవిచంద్రారెడ్డి అనే వేణు ఆతనికి కొందరు వ్యక్తులు లక్షకుమూడు లక్షలు డబ్బు ఇస్తామని ఆశ చూపారు. దాంతో రవిచంద్రరెడ్డిని ప్రైవేటు డాబా వద్ద సిట్టింగ్ ఏర్పాటు చేసారు. ఒప్పందం మేరకు ఆతనిని బెదిరించి ఆతని వద్ద ఉన్న రూ.15లక్షలు తీసుకొని కారులో పలాయనం చిత్తగించినట్లు బాధితుడు ఫిర్యాదు చేసారు. ఈమేరకు సిఐ శ్రీకాంత్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి సంఘటనల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ వివరించారు. అత్యాసకు పోయి మొదటికి మోసం పోవద్దంటూ హెచ్చరించారు. ఫిర్యాది దారుని ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసిన నిందితుల కోసం వెతుకుతున్నట్లు వివరించారు.

## కలెక్టర్ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - తిరుపతి జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథి రామిరెడ్డి



పాకాల, జూన్ 16 ప్రభాతవార్త
తోతాపురి మామిడి కాయల కొనుగోలులో జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించి, రైతులకు తక్కువ ధర చెల్లిస్తే అటువంటి ఫ్యాక్టరీలు, ర్యాంపుల యాజమాన్యాలపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా ఉద్యాన అధికారి (డి.హెచ్.ఓ) బి.దశరథి రామిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పరిధిలోని, అలాగే చంద్రగిరి మండలంలోని మామిడి ర్యాంపులను, మండీలను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును, రైతులకు చెల్లిస్తున్న ధరలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమాన్యాలు తోతాపురి జ్యూస్ మామిడి కాయలకు కేజీకి రూ. 6 నుండి రూ. 7 లకు తగ్గకుండా ధర చెల్లించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. అయితే, కొంతమంది వ్యాపారులు, దళారులు ఈ ఆదేశాలను పాటించకుండా మార్కెట్లో కృత్రిమ అలజడిని సృష్టిస్తూ, రైతుల నుండి తక్కువ ధరకే మామిడి కాయలను కొనుగోలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులకు నష్టం కలిగిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తక్కువ ధరలకు కొనుగోళ్లు జరిపే ఫ్యాక్టరీలపై, ర్యాంపుల యాజమాన్యాలపై కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దనీ జిల్లా ఉద్యాన అధికా బి.దశరథి రామిరెడ్డి అన్నారు. ఈ క్షేత్రస్థాయి తనిఖీ కార్యక్రమంలో చంద్రగిరి మండల ఉద్యాన అధికారిణి ఎస్. శైలజ, స్థానిక మామిడి రైతులు మరియు ఉద్యానశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష

తిరుపతి కలెక్టరేట్, జూన్ 16 ప్రభాతవార్త :
రాష్ట్ర సచివాలయం నుండి భూపరిపాలన, రెవెన్యూలకు సంబందించి జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా నుండి జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావుతో కలసి జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. 22 ఏ,వెబ్ ల్యాండ్, రీ సర్వే, పి జి ఆర్ ఎస్, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, సీజనల్ కండిషన్స్ నీట్ పరీక్షలు, తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ,రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) జి. జయలక్ష్మి తో కలసి పభుత్వ ప్రధాన కార్యదర్శిదిశా నిర్దేశం చేసారు. త ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు. తిరుపతి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, దేవేంద్ర రెడ్డి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోజ్ మాండ్, భరత్ నాయక్, ల్యాండ్ అండ్ సర్వే అధికారి రాంప్రసాద్, సెక్షన్ సూపరింటెండెంట్స్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం రోడ్డు విస్తరణలో వెనుకడుగు ఉండదు

### - జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

- స్క్వేర్‌ఫీట్ భూమికి రూ3100లు ఇస్తున్నాం - కడ పి.డి. వికాస్ మర్మత్
- మార్కెట్ ధర కంటే 6 రెట్లు ఎక్కువ .. భవన యజమానులు సహకరించాలి !!
- 22నుంచి విస్తరణ పనులు.. అంగీకరించకుంటే పరిహారం కోర్టులో చెల్లిస్తాం !!




సమావేశంలో ప్రసంగిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, జూన్ 16 ప్రభాతవార్త
కుప్పం పట్టణ ప్రధాన రహదారి మూడో రీచ్ రోడ్డు విస్తరణ పనుల్లో ఇక వెనుకడుగు ఉండదని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ స్పష్టం చేశారు. మంగళవారం కడ సమావేశ మందిరంలో రోడ్డు విస్తరణలో భవనాలు కోల్పోయే యజమానులు, నేతలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు సంబంధించి ఇప్పటికే నోటిఫికేషన్ సైతం ఇచ్చామన్నారు. కుప్పంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదైన వివరాల ప్రకారం సే ్వర్ ఫీట్‌కు 535రూ.లు మాత్రం ఉండగా ప్రభుత్వం రూ.3100లు చెల్లిస్తోందన్నారు. దీనికితోడు కట్టడాల నిర్మాణాలకు అదనంగా పరిహారం ఇస్తున్నట్లు చెప్పారు. 124మంది భవనాల యజమానులు రోడ్డు విస్తరణలో ఉన్నారని వీరిలో ఇంతవరకు 44మంది అంగీకరించారన్నారు. మిగతా వారు కూడా సహకరించాలని లేకుంటే చట్టప్రకారం ముందుకెళ్తామన్నారు. కడ పి.డి. వికాస్ మర్మత్ మాట్లాడుతూ భవన యజమానులకు భూమి పరిహారం ఆరు రెట్లు పెంచి అందించడం జరుగుతోందన్నారు. ప్రజల అవసరాలకోసం భూములు సేకరణ చేసుకోవచ్చని కోర్టులు కూడా ఇదివరకే పలుచోట్ల స్పష్టం చేశాయన్నారు. కుప్పం ఎయిర్ పోర్టు విషయంగా ఇరవై పిటీషన్లు కోర్టుల్లో దాఖలు కాగా సుప్రీంకోర్టు ఇటీవలే ఆ పిటీషన్లను కొట్టివేసిందని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రజలకు ఇబ్బంది లేకుండా తాము రోడ్డు విస్తరణ చేపడుతున ్నట్లు తెలిపారు. తొలుత 82అడుగులు అనుకున్నా ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని 60అడుగులకే ఫిక్స్ చేశామన్నారు. రోడ్డు విస్తరణకు సహకరించని భవన యజమానులకు అందాల్సిన పరిహారం కోర్టులో జమ చేసి పనులు చేపడ్తామని స్పష్టం చేశారు. ఈనెల 22నుంచి రోడ్డు విస్తరణ పనులు మొదలుపెడతామని తెలిపారు. కాగా కొందరు భవన యజమానులు మాట్లాడుతూ మొదటి రెండు రీచ్ పనుల్లో అలైన్‌మెంట్ సక్రమంగానే చేశారని మూడో రీచ్‌లో మాత్రం మార్పులు చేపట్టారని అధికారుల దృష్టికి తెచ్చారు. అలాగే భవనాలు పూర్తిగా కోల్పోయేవారికి ఇతర చోట్ల ప్రభుత్వ భూమి కేటాయించడంతో పాటు తమ పిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. త్వరలో నిరి ్మంచే షాపింగ్ కాంప్లెక్స్‌లో గదులు కేటాయించాలన్నారు. దీనిపై కడ పి.డి. స్పందించి ఉద్యోగాల కల్పన బాధ్యత తాము చూసుకుంటామన్నారు. మిగతా విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సిఎం పిఎ శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ, సతీష్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్‌లు పాల్గొన్నారు.

**ఎ.పి.మోడల్ స్కూల్‌లో టీచర్ ఉద్యోగం అవకాశం**

రామకుప్పం మండలం, పేరూరు గ్రామంలో గల ఎ.పి. మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీ నందు సోషియల్ స్టడీస్ (TGT) ఉపాధ్యాయ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

పోస్టు వివరాలు
పోస్టు పేరు :TGT(Trained Graduate Teacher), సబ్జెక్టు : సోషియల్ స్టడీస్
ఖాళీల సంఖ్య : 01, దరఖాస్తు గడువు : ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 7 రోజుల్లోగా దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులు పంపవలసిన ఈ-మెయిల్
apmodelschoolramakuppam@gmail.com

ప్రిన్సిపల్
ఎ.పి.మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీ
పేరూరు గ్రామం, రామకుప్పం మండలం, పిన్ కోడ్-517 401

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే



బాలాయపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే విజయోత్సవ సభకు భారీ వాహానాలలో వెంకటగిరి శాసనసభ్యులు ఆధ్వర్యంలో టిడిపి నేతలు కార్యకర్తలు ర్యాలీగా తరలి వెళ్లారు. పార్టీ జెండా ఊపి ఎమ్మెల్యే లాంఛనంగా వాహనాలను ప్రారంభి ంచారు. విజయోత్సవ సభకు వెళుతూ బాలాయపల్లిలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో రెండు సంవత్సరాలు కూటమి పరిపాలన పూర్తయిన సందర్భంగా నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం అనే విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. బాలయపల్లి, వెంకటగిరి, డక్కిలి టిడిపి నేతలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో సభకు తరలి వెళ్లారు. వెంకటగిరి గూడూరు తారు రోడ్డు అధ్వాన్నంగా ఉందని కొంతమంది గ్రామస్తులు, నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆర్అండ్బి డిఈ బాబుతో చరవాణిలో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్లు పిలిచినా గత తొమ్మిది సంవత్సరాలుగా పని పూర్తి కావడం లేదని, తారు లేదని కుంటి సాకులు చెబుతున్నారని, నేషనల్ హైవే వారికి ఎలా దొరుకుతుందని మండిపడ్డారు. ఈ.ఈ. ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని రెండు రోజుల్లోగా పనులు ప్రారంభించి త్వరితగతిని పూర్తి చేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ రోడ్డు దుస్థితిపై తాను కూడా ఇబ్బంది పడుతున్నానని ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి అని డి.ఈ.బాబును ప్రశ్నించారు. వెంకటగిరి-గూడూరు రహదారిపై సమావేశాలలో పలువురు తనను ప్రశ్నిస్తున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టింగులు ట్రాన్స్ఫర్ ల కోసం ఎమ్మెల్యేలు అవసరం అని, నాలుగు రోజులు ఉండి బదిలీపై వెళ్లేందుకు ఎస్పీని మాకు తెలియకుండా ఎందుకు కలుస్తున్నావని ఎమ్మెల్యే కురుకొండ్ల ఎస్ఐ గోపిపై మండిపడ్డారు. ఎస్సైలుగా కండలేరు, బాలాయపల్లిలో పోస్టింగులు వేయించానని తెలిపారు. పనులు చేయలేకుంటే బదిలీపై వెళ్లిపోవాలని, నేనే తాను ఎస్పీకి చెప్పే పంపిస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భారీ ర్యాలీకి విజయోత్సవ సభకు డిసిసిబి చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం, డైరెక్టర్ ఆరికట్ల శ్రీరాములు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రావి సత్యం నాయుడు, టిడిపి నేతలు కూని శ్రీహరి, జడపల్లి కోటేశ్వర గౌడ్, బి.కళ్యాణ్ రెడ్డి, మారెళ్ళ వెంకటాద్రి, దాసరి కోటేశ్వరరావు, తాళ్లూరు ప్రసాద్ నాయుడు, చిత్తూరు ఈశ్వరయ్య, సీవికె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చివరి వారంలో వేషధారణల ప్రదర్శనలు

- భక్తిశ్రద్ధలతో మరుపొంగళ్ళు



తిరుపతి, జూన్ 16 ప్రభాతవార్త: తిరుపతి ప్రజల ఆరాధ్య దైవమైన తాతయ్యగుంట గంగమ్మకి నిర్వహించే ఐదవ మరు పొంగళ్ళు కార్యక్రమం మంగళవారం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో వైభవంగా జరిగింది. గంగమ్మ జాతర అనంతరం ఐదు మంగళవారాల పాటు కొనసాగుతున్న మరు పొంగళ్ళు సంప్రదాయంలో చివరి మంగళవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అలంకార సేవలు నిర్వహించారు. భక్తులు పొంగళ్ళు సమర్పించి కుటుంబ శ్రేయస్సు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తుల గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో కళాకారులు వివిధ పురాణ, జానపద, దైవిక పాత్రల వేషధారణలతో పాల్గొని భక్తులను ఆకట్టుకున్నారు. నేరేళ్లమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గంగమ్మ ఆలయం వరకు భక్తి పారవశ్యంతో కొనసాగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీ గంగమ్మ గుడి చైర్మన్ ,మాజీ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్రెడ్డి గంగమ్మ పై తిరుపతి ప్రజలకు ఉన్న అపారమైన భక్తి, విశ్వాసానికి మరు పొంగళ్ళు కార్యక్రమాలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఆర్ సి మునికృష్ణ, ఆలయ ఇఒ జయకుమార్ అధికారులు, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్రెడ్డి, కళాకారులు, పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ ఆర్సి మునికృష్ణ, ఆలయ ఈవో జయ కుమార్ అధికారులు, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్, కళాకారులు, ప్రసాద్, కేవన్ రాజా, కోదండపాణి, మేకల గంగయ్య, మురళి, దీపక్ యాదవ్, మిట్టపల్లి బ్రహ్మానంద రెడ్డి, మణికంఠ వాసు, కృష్ణమూర్తిరెడ్డి, నాగరాజరెడ్డి, అన్నూరు మునిరత్నమాచారి, భాస్కరాచారి, జ్యోతి, శ్రావణి, జయమ్మ, అరుణమ్మ, పార్వతి, కళ్యాణి, సిద్ధమ్మ, కల్పన, పద్మావతి, లక్ష్మి ్మ, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

- 80 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం




పాకాల, జూన్ 16 ప్రభాతవార్త: పాకాల మండలంలో జరిగిన ఒక పెద్ద చోరీ కేసును పోలీసులు ఛేదించారు. చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు 80 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పాకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టి చిన్న గోవిందు పత్రికా సమావేశంలో వెల్లడించారు. ఆర్. చిరంజీవి (32 సంవత్సరాలు), తండ్రి పేరు ఆర్. వెంకటేష్, కూలి, పోలకల రెడ్డివారిపల్లి గ్రామం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాల మొత్తం 80 గ్రాములు 1. సాదా బంగారు గొలుసు, 10 గ్రాములు 2. సాదా బంగారు గొలుసు 16 గ్రాములు 3. సాదా బంగారు హారం (నెక్లెస్) 15 గ్రాములు 4. రెండు పేటల బంగారు గొలుసు 39 గ్రాములు ఉన్నాయన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, చంద్రగిరి డి.ఎస్.పి బేతపూడి ప్రసాద్ సూచనలతో. ప్రాంతంలో జరుగుతున్న దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పాకాల పోలీసు అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. చిన్న గోవిందు, సబ్ ఇన్స్పెక్టర్ సి.తరుణ్, పోలీసు కానిస్టేబుళ్లు ముని శేఖర్, శ్రీనాథ్ మరియు హోంగార్డ్ రెడ్డప్పలతో కూడిన ప్రత్యేక బృందం నిఘా పెట్టింది. మంగళవారం ఉదయం ప్రాంతంలో ఉట్లవారిపల్లి గ్రామ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడు ఆర్. చిరంజీవిని అరెస్ట్ చేసి, అతని వద్ద ఉన్న బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. సమర్థవంతంగా పనిచేసి ఈ చోరీ కేసును అతి తక్కువ కాలంలో ఛేదించిన పాకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. చిన్న గోవిందు, సబ్ ఇన్స్పెక్టర్ సి. తరుణ్, పోలీసు కానిస్టేబుళ్లు శ్రీనాథ్, ముని శేఖర్లను జిల్లా ఎస్పీ ద్వారా ప్రత్యేక బహుమతులకు (రివార్డులకు) సిఫార్సు చేయనున్నట్లు పాకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. చిన్న గోవిందు తెలిపారు.

## రెడ్ సాండర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవిరాజు



పుత్తూరు, జూన్ 16 ప్రభాతవార్త : రెడ్ సాండర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పుత్తూరు పట్టణంలో ఈ నెల 15వ తేదీన అటవీ శాఖ అనుమతులతో రెడ్ సాండర్స్ లైసెన్స్డ్ గోదాములను నిర్వహిస్తున్న వ్యాపారవేత్తలతో రెడ్ సాండర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కొండేటి అంజనేయులు గోదాములో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మరో ఉపాధ్యక్షుడిగా రామ్మోహన్, ప్రధాన కార్యదర్శిగా అనిల్ చౌదరి, కార్యదర్శులుగా పి.భాస్కర్, వెంకటేశ్వర్లు (చిన్న), కోశాధికారిగా కె.మల్లికార్జునరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కె.మురళీధర్, ఎస్.మనోహర్రెడ్డి, బి.సుబ్బరాయులు ఆచారి, సాయి శ్రీనివాస్, సలహాదారుగా నాగయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షుడు రవిరాజు మాట్లాడుతూ ప్రపంచంలో అరుదైన, అత్యంత విలువైన సహజ వనరుల్లో ఒకటైన ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్లోనూ అది కూడా శేషాచలం పరిసర ప్రాంతాల్లో లభించడం మన రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఎర్రచందనం రంగ అభివృద్ధికి, చట్టబద్ధమైన వ్యాపార విస్తరణ, ఎగుమతుల పెంపు, ఎర్రచందనంతో బొమ్మలు తయారుచేసే హస్త కళాకారుల సంక్షేమం, ఉపాధి అంశాలకు సంబంధించి సంఘం పట్టుదలతో పనిచేస్తుందని తెలిపారు.

## ఆరుద్ర నక్షత్రం...వస్త్రాభిషేకం

ఏర్పేడు,జూన్ 16 ప్రభాతవార్త: అరుద్ర నక్షత్రం సందర్భంగా గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరుని సన్నిధిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించినట్లు ఆలయ చైర్మెన్ బత్తలగిరినాయుడు మంగళవారం వివరించారు. ఈ సందర్భంగా చైర్మెన్ బత్తల గిరినాయుడు మాట్లాడుతూ స్వామి జన్మనక్షత్రం ఆరుద్ర ఇప్పటి వరకు దేవస్థానం తరపున నిర్వహిస్తున్నామని అయితే ఇక మీదట భక్తులకు అవకాశం కల్పించుటకు దీనిని సేవగా నిర్వహించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. స్వామి జన్మనక్షత్రం సందర్భంగా ఎవరైతే స్వామి వారికి అభిషేకం జరిపించుకుంటారో వారి మరోరథం తీరుతుందని వివరించారు. ఈ సందర్భంగా గుడిమల్లం అలయంలో స్వామివారికి 'వస్త్రాభిషేకం' నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సేవకు రూ.10,116లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సేవలు చేయించుకున్న భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు ప్రత్యేకాశీర్వచనాలు అందించబడుతుందని గిరినాయుడు వివరించారు.

## తహశీల్దార్ను కలిసిన బిజెపి నాయకులు



వరదయ్యపాలెం, జూన్ 16 ప్రభాతవార్త: వరదయ్యపాలెం నూత నతహశీల్దార్ శివరాం సుబ్బయ్యను వరదయ్య పాలెం మండల బిజెపి అధ్యక్షులు కె.దిలీప్ రాయల్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, వేలూరు పురుషోత్తం, సీనియర్ నాయకులు, భాస్కర్ రెడ్డి, సుబ్బరత్నమ్మ, జిల్లా ఓబీసీ, మోర్చ కార్యదర్శి, ఆర్ మురళి, మండల జనరల్ సెక్రెటరీ, వేలూరు సూర్యనారాయణ, ఎస్సీ సెల్, మండల అధ్యక్షులు, యేసు, మైనార్టీ అధ్యక్షులు, కుమార్ మండల ఉపాధ్యక్షులు, జయశంకర్, బి. సుబ్రహ్మణ్యం, నాయకులు, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రిపై వాఖ్యలు బాధాకరం : ఎమ్మెల్యే బొజ్జల



తొట్టంబేడు, జూన్ 16 ప్రభాతవార్త: ఉపాధ్యాయ వృత్తిలో ఉంటు ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి, చంద్రబాబు నాయుడు పిలుపుతో ప్రజలకు సేవ చేద్దాం అనే దృక్పథంతో రాజకీయాలలో అడుగుల వేసి తన స్వయంకృషితో ఉన్నత స్థాయికి చేరుకుని,ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన హోంమంత్రి వంగలపుడి అనిత పై వైసీపీ నాయకుడు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను అని మంగళవారం నాడు పాత్రికేయులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలియజేసారు. అమర్నాథ్ హోంమంత్రి పై చేసిన వాక్యాలకు వైకాపా అధినేత జగన్ మోహన్రెడ్డి ఏం చర్యలు తీసుకుంటారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఓట్ల నష్టం జరగకుండా బిఎల్ఎలు వ్యవహరించాలి

పరిశీలకుడు డి.జయప్రకాశ్



పుత్తూరు, జూన్ 16 ప్రభాతవార్త : నగరి నియోజకవర్గంలో ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్ల నష్టం జరగకుండా పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు జాగ్రత్తగా వ్యవహరించాలని, నియోజకవర్గ వైసిపి సర్ పరిశీలకుడు, పుత్తూరు మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ డి.జయప్రకాశ్ (చిట్టి) తెలిపారు. సర్ కార్యక్రమంలో పాల్గొంటున్న బిఎల్ఎల సమస్యల పరిష్కారం దిశగా మాజీ మంత్రి ఆర్.కె.రోజా ఆదేశాల మేరకు మంగళవారం నగరి నియోజకవర్గ వార్ రూమ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ బూత్కు సంబంధించిన సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించే దిశగా పది మంది సభ్యులతో కూడిన ప్రత్యేక బృందం అందుబాటులో వుంటుందన్నారు. ఈ వార్ రూమ్ ద్వారా ఫారాలు నింపడం, లీగల్ సమస్యలు, సర్ ప్రక్రియలో ఎదురయ్యే అన్ని రకాల ఇబ్బందులను పరిష్కరించేందుకు చర్యలఉ తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి రోజు ప్రతి బూత్లో జరుగుతున్న ఎన్యూమరేషన్ ఫారాలు ఎన్ని పూర్తవుతున్నాయనే విషయాన్ని మానిటరింగ్ టీమ్ పర్యవేక్షిస్తుందని వివరించారు. పార్టీ బిఎల్ఎలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే వార్ రూమ్ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంగా వెళ్లే బస్సులపై ప్రత్యేక నిఘా




తిరుపతి రవాణ, జూన్ 16 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలో రవాణా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ బస్సులపై రవాణా శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో రెండు బస్సులను స్వాధీనం చేసుకోగా,మరో 30 బస్సులపై కేసులు నమోదు చేసి మొత్తం రూ. 10 లక్షల రూపాయల మేర జరిమానా విధించారు.తనిఖీల్లో భాగంగా కలకత్తా నుండి బెంగళూరుకు ప్రయాణిస్తున్న ఒక బస్సు ఆల్ ఇండియా పర్మిట్ పన్ను చెల్లించకుండా నడుపుతున్నట్లు గుర్తించి, మోటారు వాహన తనిఖీ అధికారి మోహన్ కుమార్ దానిని స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనానికి పన్ను, అపరాధ రుసుము కలిపి రూ. 5,20,000 చెల్లించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇదే విధంగా నిబంధనలు ఉల్లంఘించిన మరో 30 వాహనాలపై కేసులు నమోదు చేసి, సుమారు రూ. 5 లక్షల జరిమానా విధించారు.ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, మోహన్ కుమార్, అతికా నాజ్, రమణ నాయక్, ప్రసాద్ వర్మ పాల్గొన్నారు.

## అభివృద్ధిలో బ్యాంకులు భాగస్వాములు : కలెక్టర్



చిత్తూరు, జూన్ 16 ప్రభాతవార్త: జిల్లా సమగ్ర అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని, ఆ దిశగా బ్యాంకులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ సుమిత్కుమార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్కుమార్ అధ్యక్షతన డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతు పంట సాగుకు అవసరమైన పంట రుణాలు, షార్ట్ క్రాప్ ప్రొడక్షన్ రుణాల మంజూరులో ప్రతి టర్మ్ క్రాప్ బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పంట పెట్టుబడి సాయం కోసం రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకులు శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా వ్యవసాయ, పారిశ్రామిక ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంలో బాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల ద్వారా మేలు జరిగేలా అర్హులైన లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. పీఎం స్వనిధి, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్జ్యోతి బీమా యోజన ఇలా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభఉత్వం ద్వారా అమలు చేసే పథకాలకు సంబంధించి జిల్లాలో ప్రతి బ్యాంకుకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అలాగే జిల్లా ఆర్థిక వ్యవస్థలో పశుసంవర్ధక, డెయిరీ రంగాల పాత్ర కీలకమని, ఈ రంగాల్లో రుణాల పంపిణీని మరింత వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో డెయిరీలతో సమన్వయం చేసుకుని రైతులకు అవసరమైన ఆర్థిక సహాయంను అందించాలన్నారు. అలాగే బ్యాంకు లింకేజ్ పొందిన మహిళలకు అసెట్ ఇన్సూరెన్స్ కవరేజ్ కల్పించాలన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంకు బ్యాంకు లింకేజీకి సంబంధించి 13,444 స్వయం సహాయక సంఘాలకు 2,066.45 కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి వివిధ బ్యాంకులు ఆమోదించడం శుభపరిణామం అన్నారు. అలాగే పారిశ్రామిక రంగానికి సంబంధించి రుణ దరఖాస్తులు పెండింగ్లో లేకుండా బ్యాంకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే అక్రమ మద్యం తయారీని విడిచిపెట్టిన కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించడానికి బ్యాంకులు రుణాలు మంజూరు చేసి సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ షేక్ ఇనూస్, ఇండియన్ బ్యాంకు డిప్యూటీ జోనల్ మేనేజర్ హేమ మాలతి, ఆర్బిఐ ఎల్బిఒ రోహిత్ అగర్వాల్, నాబార్డు డిడిఎం చంద్రశేఖర్, కెనరా బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ సుదర్శన్రెడ్డి, ఎపి గ్రామీణ వికాస్ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ వంశీ, వివిధ బ్యాంకుల ప్రాంతీయ మేనేజర్లు, వ్యవసాయ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ప్రాజెక్టు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి అభిషేకాలు



శ్రీకాళహస్తి,జూన్ 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16కాళ్ళ మండపంలో వెలసిన ఆంజనేయ స్వామికి మంగళవారం సందర్భంగా ప్రత్యేకాభిషేకాలు అలంకారాలు నిర్వహించారు.అలాగే దిగువ సన్నిధివీధిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకాభిషేకాలు అలంకారాలు నిర్వహిం చారు. ఆలయంలోని 16కాళ్ళ మండపంలో వెలసిన ఆంజనేయ స్వామిని నిత్యం భక్తులు దర్శించుకుంటున్నారు. వేదపండితుల వేదమంత్రోచ్చారణలో ఆలయ ఆవరణ దద్దరిల్లింది. అనంతరం స్వామివారికి ప్రత్యేకాలంకరణ నిర్వహించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## వినికిడి యంత్రాలు వీల్ చైర్లు పంపిణీ



బాలాయపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు ఏ.ఎల్.ఎం.కో. సంస్థ సహకారంతో, సమగ్రశిక్షా తిరుపతి ఆధ్వార్యంలో వీల్ చైర్లు, వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఎంఈఓలు నాగేశ్వరరావు, ప్రదీప్ కుమార్ పాల్గొన్న హెచ్ఎం ఉషారాణి, భవిత కేంద్రం టీచర్లు డివి శోభారాణి, జె.వాసవి పాల్గొన్నారు. భవిత కేంద్రాలతో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రయోజనం అని ఎంఈఓ నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరతలు కలిగిన విద్యార్థులకు భవిత కేంద్రాల ద్వారా అన్ని సౌకర్యాలు, శిక్షణ కలిగిస్తుందని భవితకేంద్రం ట్రైనర్ డివి శోభారాణి చెప్పారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఈ పాఠశాలలో ఉచిత పాటు వారికి మంచి నడవడిక కూడా నేర్పిస్తామని తెలిపారు.

## నేదురుమల్లిని కలిసిన గిరిజన కుటుంబాలు



వెంకటగిరి, జూన్ 16 ప్రభాతవార్త: పట్టణంలోని నాలుగో వార్డులో నివాసం ఉంటున్న పలువురు గిరిజనులు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్కుమార్ రెడ్డిని కలిసి సమస్యలు తెలియజేశారు. నాలుగో వార్డులో అనేక సమస్యలతో తాము ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. తాగునీరు కూడా సక్రమ రావడంలేదని చెప్పారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని రామ్కుమార్రెడ్డి వారికి తెలిపారు. నాయకులు కలిసి సమస్యలు తెలియజేశారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాలయ్య, పట్టణ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## స్థలాల పరిరక్షణ పోరాటానికి అండగా ఉంటా: నేదురుమల్లి



వెంకటగిరి, జూన్ 16 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు జరుగుతున్న ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్కుమార్రెడ్డి తెలిపారు. ఎన్జెఆర్ భవన్లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు నేదురుమల్లిని మర్యాదపూర్వకంగా కలిసి పట్టణంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ముఖ్యంగా జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానం, సమితి స్థలాలు తదితర ప్రజా ఆస్తులను కబ్జాల నుంచి రక్షించాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలో అనేక చోట్ల విలువైన ప్రభుత్వ భూములను బోగస్పట్టాలతో కబ్జా చేస్తున్నారని తెలిపారు. విలువైన భూములను ప్రజల అవసరాల కోసం కాపాడుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా నేదురుమల్లి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడం అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కమిటీ నాయకులు చిట్టేటి హరికృష్ణ,విశ్రాంత ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.వి.రమణారెడ్డి, జి.కృష్ణారెడ్డి, ఎస్.వి.నరసింహులు,వి.వి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ నిర్మించేందుకు ప్రతిపాదనలు



తడ,జూన్ 16 ప్రభాతవార్త: గ్రీన్ క్లైమేట్ ఫండ్, ఎన్హాన్సింగ్ క్లైమేట్ రెసియల్స్ ఆఫ్ ఇండియాస్ కోస్టల్ కమ్యూనిటీస్ ప్రాజెక్టు పరిధిలోని పులికాట్ సరస్సు ల్యాండ్ స్కేప్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్ సమావేశం తడ ఎంపీడీవో కార్యాలయం నందు పులికాట్ అటవీ శాఖ రేంజ్ అధికారి రమణయ్య అధ్యక్షతన సాగింది పులికాట్ సరస్సు ల్యాండ్ స్కేప్లో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. తడ మండలం రామాపురం వద్ద పులికాట్ సరస్సు ఉప్పునీరు పంట పొలాల్లోకి ప్రవేశించకుండా చెక్ డ్యామ్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు.వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు నేల సారాన్ని పెంపొందించే పద్ధతులు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు మరియు అనుకూల వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే ప్రతిపాదనలు కూడా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పులికాట్ రేంజ్ అటవీశాఖ అధికారి రమణయ్య, ఎమ్మార్వో రవికుమార్, ఎంపీడీవో శేఖర్ నాయక్, ఇరిగేషన్ డిఈ కస్తూరి, జెఈ సంతన్ కుమార్, వ్యవసాయాధికారి కిరణ్, ఏపీఎం రాజారెడ్డి, మత్స్యకార శాఖ ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరిక : ఎంఈఓ

వాకాడు, జూన్ 16 ప్రభాతవార్త: మండలంలోని తీపలపూడి, కొత్తూరు గ్రామాలలో ప్రైవేటు పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను చేర్పించడం జరిగిందని ఎంఈఓ విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎంఈఓ విజయ్ కుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని తీపలపూడి పాఠశాలకు విద్యార్థు లేక పాఠశాలను మూచే దశలో తాను ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ ప్రోత్సహించడంతో తల్లిదండ్రులు ప్రైవేటు బడులకు పిల్లలను మాన్పించి ప్రభుత్వ పాఠశాలలో పిల్లను చేర్పించారు.

## కాలువ భూమి కోసం సర్వే

వాకాడు, జూన్ 16 ప్రభాతవార్త: మండల కేంద్రమైన చర్చి కాంపౌండ్ నుండి ఆక్రమణల్లో ఉన్న డ్రైనేజీ కాలువ భూమికి సర్వే జరిగింది. శుక్రవారం ఎంపీడీవో సాయిప్రసాద్, మండలం సర్వేయర్ గోపిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, ఏపీవో విజయ, విలేజ్ సర్వేర్లు డ్రైనేజ్ కాలవను పరిశీలించి సర్వే చేశారు. వాకాడు టిడిపి సీనియర్ నాయకుడు,కెవిసి ప్రెసిడెంట్ వేము దినకర్ బాబు ఫిర్యాదు మేరకు పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో అన్నారు. ఎంతోకాలంగా డ్రైనేజీ కాలువ ఆక్రమణలో ఉందన్నారు. కాలువను సంబంధించిన రైతులు పూడిక తీసి పొలంగా మార్చుకోవడంతో చర్చి కాంపౌండ్ పైనుంచి వచ్చే నీరు ఆగిపోవడంతో మురికి నీరు దుర్వాసన రావడం దీని ద్వారా అంటివ్యాధులు వస్తాయని, వెంటనే కాలువను గుర్తించి పూడికి తీసి కొత్తగా డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేయాలని దినకర్ బాబు అధికారులకు సూచించారు. ఎంపీడీవో స్పందించి కాలువ భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేసి నివేదికన అందజేయాలని సర్వేయర్లను ఆయన కోరారు.

## వివిధ కేసులు ముద్దాయిల అరెస్టు

దొరవారిసత్రం,జూన్ 16 ప్రభాతవార్త: వివిధ కేసుల్లో ఉన్న ఇద్దరు ముద్దాయిలను సోమవారం సాయంత్రం తిరుపతి జిల్లా తల్లంపాడు టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నారు. పోలీసులు వివరణ మేరకు దొరవారిసత్రం మండలం పరిధిలోని నేల్లబల్లి గ్రామ సమీపంలోని ట్రాన్స్ఫారం చోరీ చేసిన ముద్దాయిలు దిమ్మంటి శ్రావణ్ కుమార్, నిటపల్లి ప్రేమ్కుమార్ వివిధ సెక్షన్లో కేసు నమోదు చేసిన పోలీసులు కావల్ లోని సాంబశివపురం క్రాస్ రోడ్డు వద్ద మోటార్ సైకిల్ను దొంగిలించినట్లు పోలీసులు నిర్ధారించారు. చాకచక్యంగా విచారణ చేయగా వారు వద్ద నుండి 10 కేజీల కాపర్ వైర్ వారి వద్ద నుండి స్వాధీనం చేసుకొనిరు ముద్దాయిలను మంగళవారం కోర్టుకు హాజరుపరిచారు. ఈ కేసులు కృషిచేసి ఎస్సై చౌదరి వారి సిబ్బందిని ను నాయుడుపేట రూరల్ అభినందించారు.

## ఆలయ ఉగ్రాణం ఇన్స్పెక్టర్ ప్రసాద్కు సాదర వీడ్కోలు



తిరుచానూరు, జూన్ 16 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీ పద్మావతి ఆలయంలో ఉగ్రాణం ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తూ బదిలీపై తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్తున్న సందర్భంగా మం గళవారం స్థానిక డిప్యూటీవో హరీంద్రనాథ్, ఏవి ఎస్ఓ రాధాకృష్ణమూర్తి, ఆలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ తిరుచానూరు ఆలయంలోని పలు విభాగాలలో పనిచేసి తనదైన ముద్ర వేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరెంట్ శ్రీవాణి, గణేష్, ధనలక్ష్మి, ప్రభాకర్, శేషు, శీను, మనీ, తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎంపి రాహుకేతు దోష నివారణ పూజలు



శ్రీకాళహస్తి,జూన్ 16 ప్రభాతవార్త: బీహార్ పార్లమెంటు సభ్యుడు రాజేష్వర్మ కుటుంబ సభ్యులతో మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించు కున్నారు. వారికిఆలయ మర్యాదలతో ఆలయ ఇఓ బికె వెంకటేశులు ఆదేశాలతో ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్బాబు, ఎపిఆర్ఓ రవిలు దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఏర్పాట్లును ఆలయ ఎఇఓ విద్యాసాగర్రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, పర్యవేక్షకులు సి.నాగభూషణం యాదవ్ విఆర్ఓ శివకుమార్లు పర్యవేక్షించారు.